# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

బుధవారం,జూన్, 17,2026

పేజీలు : 8


## జీలుగు విత్తనాలతో భూమి సారవంతం

కొల్చారం, జూన్ 16 : (ప్రజా దర్బార్) మండల రైతులు సేంద్రియ సాగు వైపు మళ్లేలా ప్రోత్సహించడానికి, వ్యవసాయ శాఖ ద్వారా జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకి పంపిణి చేయడం జరుగుతుందని ఏ ఓ శ్వేతా కుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో జీలుగు విత్తనాలువేసిన పంటలను పరిశీలించారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడడం వల్ల తగ్గుతున్న భూసారాన్ని పెంచే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు .

## ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ కుమారుడికి ఆర్థిక సహాయం

అల్వాల్, జూన్ 16 (ప్రజాదర్బార్): డ్రైవర్ విజయేంద్ర సింగ్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, శస్త్రచికిత్స కోసం సుమారు రూ.5 లక్షలు అవసరమని తెలిసి సహచర డ్రైవర్లు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. టుషార్ క్యాబ్ హైదరాబాద్, అల్వాల్ కు చెందిన సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో డ్రైవర్లు కలిసి విరాళాలు సేకరించి మొత్తం రూ.82,581లను బాధిత కుటుంబానికి డిజిపి సి వి ఆనంద్ చేతుల మీదుగా అందజేశారు. సహచర డ్రైవర్లు చూపిన మానవత్వానికి సివి ఆనంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సాగర్, షాజన్, లక్ష్మీనారాయణ, పవన్, రాజు, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సహచర డ్రైవర్లు చూపిన మానవత్వానికి స్థానికులు అభినందనలు తెలిపారు.




## రెవిన్యూ భూ సమస్యలను పరిష్కరించాలి - కలెక్టర్





నల్లగొండ జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజాదర్బార్)ఫారెస్ట్, రెవిన్యూ భూముల సమస్యలు త్వరగా పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ అన్నారు. మంగళవారం ఆయన తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఫారెస్ట్ భూములు, రెవిన్యూ భూములకు సంబంధించిన సమస్యలు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యాలయం లోని ఫైళ్లను పరిశీలించి, ఫారెస్ట్ భూములు, రెవిన్యూ భూములకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.భూముల యాజమానులు, సరిహద్దులు, గెజిట్ నోటిఫికేషన్లు, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశాల పై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఫారెస్ట్ మరియు రెవిన్యూ శాఖల మధ్య ఉన్న భూవివాదాలు, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సూచించారు.అలాగే భూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని పలు విభాగాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ అనిల్ కుమార్,తదితరులు ఉన్నారు.

## మెట్ పెల్లి ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల ప్రతినిధి జూన్ 16 (ప్రజా దర్బార్) మంగళవారం మెట్ పెల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించి జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా ఆసుపత్రి కో-ఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, ఎమ్మార్వో నీత, వైద్యులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### మెట్ పెల్లి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల ప్రతినిధి జూన్ 16 (ప్రజా దర్బార్) మంగళవారం రోజున జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ లో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ నీత , రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ప్రభుత్వ హాస్టళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా బ్యూరో 16 జూన్ (ప్రజాదర్బార్):- తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ హాస్టళ్లలో 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. షాద్‌నగర్ పరిసర ప్రాంతాలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. షాద్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ లో వసతి సౌకర్యం అందుబాటులో ఉంది.



దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:- కుల ధృవీకరణ పత్రం (మీ సేవ ద్వారా) ఆదాయ ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు గత తరగతి మార్కుల మెమో స్టడీ సర్టిఫికేట్/బోనఫైడ్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు విద్యార్థులు పూర్తి వివరాల కోసం సంబంధిత శాఖ అధికారులను లేదా హాస్టల్ నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 93944 18143

# బార్ కౌన్సిల్ సభ్యురాలు శైలజకు ఘన సన్మానం...

## - న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి.

సుల్తానాబాద్, జూన్ -16(ప్రజా దర్బార్) : తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యురాలు, గోదావరిఖని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు, సీనియర్ న్యాయవాది సిహెచ్. శైలజను సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఏకైక న్యాయవాదిగా సిహెచ్. శైలజ విజయం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె ఎన్నిక న్యాయవాదుల సమాజానికి మరింత ప్రోత్సాహాన్ని అందించిందని అన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి శైలజ ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.



శైలజకు బార్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణతో పాటు న్యాయవాదులు దివాకర్ రావు, శ్రీనివాసరావు, శ్రీరాములు, తిరుపతి రెడ్డి, భూమయ్య, రమేష్, అజయ్, శ్యామ్‌సుందర్, వెంకటేష్, పృథ్వీ, స్నేహ, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి: - దొగ్గలి శ్రీధర్ డిమాండ్..

ప్రజాదర్బార్, కరీంనగర్ : ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ తల్లిదండ్రులను పిప్పి పిలుస్తున్నారు ప్రభుత్వం వెంటనే ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ఏఏ పాఠశాలకు ఎంత ఫీజులు ఏ కళాశాలలకు ఎంత ఫీజులు అని ప్రభుత్వం నియంత్రణ చేయాల్సి ఉందని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల కళాశాల దోపిడీని అరికట్టాలి ప్రభుత్వం లక్షలాది రూపాయలు తల్లిదండ్రుల నుండి దోచుకున్న దీనిని పట్టించుకోవడం లేదు. జిల్లా స్థాయిలో పర్యవేక్షించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలతో కుమ్మక్కవుతున్నారు. ఎన్ని ఫిర్యాదు చేసిన దానిపై చర్యలు




లేవు విచారణ లేదు యదేచ్ఛగా దోపిడీ చేయడానికి వారికి లైసెన్స్ ఇచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారు. జి.ఒ. ఎమ్ఎస్ నెంబర్ 91 తేదీ 6-08-2009 ప్రకారం ప్రైవేటుపాఠశాలలు కనీసం మూడు దుకాణాల వివరాలను ప్రకటించాలి. పుస్తకాలు నోట్ బుక్స్ స్టేషనరీని స్కూల్ కౌంటర్లో విక్రయించిన అది నో నో ప్రాఫిట్ నో లాస్ ప్రతిపాదకన మాత్రమే ఉండాలి. తల్లిదండ్రులు నిర్దిష్ట దుకాణం లేదా స్కూల్ నుంచి కొనుగోలు చేయాలని బలవంతం చేయరాదు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు బుక్కులు డ్రెస్సులు అమ్మిన విద్యాశాఖ అధికారి తెలిసిన ఏమీ తెలియనట్లు ప్రవర్తిస్తున్నారు దీనిపై ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేని పక్షాన విద్యాశాఖ అధికారుల తీర్పు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు , నిరాహార దీక్షలు నిర్వహిస్తామనీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ సంఘం నాయకులు మాదాసు సంజీవ్ తెలిపారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

గణపురం, ప్రజాదర్బర్ జూన్ 16. గణపురం మండల కేంద్రానికి చెందిన రాచర్ల రాధిక రామకృష్ణ కుమారుడు రాచర్ల అక్షయ సందేశ్, ఇటీవల విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 646 వా ర్యాంక్ సాధించగా మంగళవారం నియర్ అండ్ డియర్ గ్రూప్ స్నేహితుల కుటుంబ సభ్యులు సన్మానించారు, ఓ బి సి కోటాలో ఖరాగ్ పూర్ ఐఐటీలో సీటు సాధించగా శాలువాలతో సన్మానించారు. ఐఐటీలో ఉన్నత చదువు చదివి మంచి



ఉద్యోగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నియర్ అండ్ డియర్ ప్రెసిడెంట్ కూతురు రమణ, స్వాతి, చాగర్తి లక్ష్మీనారాయణ, అనూష, దూలం కుమార్, శ్రీదేవి, నడిగోటి రాములు, సౌజన్య, కర్రు రఘు, సరిత, ఓడపల్లి భాస్కర్, లత, కదారి మహేందర్, నాగరాణి, రాజేందర్, శ్యామల, శ్రీధర్, రోజా, మైనాల వెంకటేశ్వర్లు, వనమాల, నగేష్, భాగ్యలక్ష్మి, స్వామి, రమ, దౌడు రమేష్, సుమలత, ధనంజయ, లలిత, అజ్మత్, జరీనా, భాస్కర్ సంధ్య, సంతోష్ శిరీష, తదితరులు సన్మానించారు.

# పస్పులలో ఘనంగా లింగమయ్య జాతర



మక్తల్ జూన్ 16 ప్రజాదర్బార్ మక్తల్ మండలంలోని పస్పుల గ్రామంలో మంగళవారం లింగమయ్య జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిష్ణ నది నుంచి తీసుకువచ్చిన జలాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయం వద్ద ఉన్న బావిలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం గ్రామంలోని పోలమవ్వ ఆలయం వద్ద పూజలు చేపట్టి, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి నర్సింహులు, ఉప సర్పంచ్ హోటల్ రవి, మాజీ సర్పంచ్ దత్తప్ప, వరారెడ్డి, వార్డు మెంబర్ చింతకాయల ఆంజనేయులు, శివ కుమార్, లింగప్ప, పస్పుల రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# గంజాయి పట్టివేత -- ఐదుగురు వ్యక్తులు అరెస్ట్.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జూన్ 16. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సీసీఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న గడ్డిగానిపల్లికి చెందిన సెగ్గం సాయి వర్ధన్, సెగ్గంపల్లికి చెందిన దాసరి వంశీ, దుర్గం మహర్షిలను అదుపులోకి తీసుకుని విచారించగా. వారు ఇచ్చిన సమాచారంతో గంజాయి సరఫరా చేస్తున్న ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం, రొయ్యూరు గ్రామానికి చెందిన జాడి మనోజ్, దుర్గం కిరణ్‌లను కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి మొత్తం 210 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని, గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# మండల ఉప సర్పంచుల చైతన్య సదస్సు ఘనంగా నిర్వహణ

## -గ్రామీణ అభివృద్ధే లక్ష్యంగా మండల ఉప సర్పంచుల సంఘం ఏర్పాటు-

## అధ్యక్షుడిగా చిన్నఎల్కిచెర్లకు చెందిన చక్కని మహేష్ ఏకగ్రీవ ఎన్నిక

కొందుర్గు జూన్ 16(ప్రజాదర్బార్):-కొందుర్గు మండల పరిధిలోని ఉప సర్పంచుల చైతన్య సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచులు హాజరై గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, పంచాయతీల బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఉప సర్పంచుల పాత్ర కీలకమని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం వంటి అంశాలపై చర్చించారు.

అనంతరం కొందుర్గు మండల ఉప సర్పంచుల సంఘం ఏర్పాటు చేసుకోవాలని సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా చిన్నఎల్కిచెర్ల గ్రామానికి చెందిన చక్కని మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అదేవిధంగా మండల కమిటీకి కింది విధంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షులు:
చిప్ప చంద్రశేఖర్ -- కొందుర్గు
అధ్యక్షులు:
చక్కని మహేష్ -- చిన్నఎల్కిచెర్ల
ఉపాధ్యక్షులు:



మంగన్నగారి దామోదర్ రెడ్డి -- పర్వతాపూర్
డి. రాము -- తంగళ్లపల్లి
ప్రధాన కార్యదర్శి:
కుంటోళ్ల నరేష్ -- భైరంపల్లి
కార్యనిర్వాహక అధ్యక్షులు:
రమేష్ నాయక్ -- వెంకిర్యాల
కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు:
సయ్యద్ ముస్తఫా
కార్యదర్శులు:
వెంకటేష్ గౌడ్ -- లక్ష్మీదేవిపల్లి
మహేష్ -- ఆగిర్యాల
కోశాధికారి:
మహ్మద్ అలీం -- ఉత్తరాస్పల్లి
ప్రధాన సలహాదారులు:
గండేటి రాజనర్సింహ్మ రెడ్డి -- విశ్వనాథపూర్
రవీందర్ రెడ్డి -- లాలాపేట్

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు చక్కని మహేష్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి గ్రామీణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.మండల ఉప సర్పంచుల సంఘం ఏర్పాటు కావడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత సమన్వయం ఏర్పడుతుందని పలువురు ఉప సర్పంచులు అభిప్రాయపడ్డారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

# నేడు కుల్కచర్ల మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



కుల్కచర్ల, జూన్ 16(ప్రజాదర్బార్)వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రానికి బుధవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి రానున్నారని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన 46మంది కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రతిభగల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

అల్వాల్, జూన్ 16: అల్వాల్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కౌకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కాల్ రైట్ గ్రూప్ ఆఫ్ ఇండియా సంస్థ మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేసింది. ఈ సందర్భంగా అల్వాల్ మండల టాపర్‌గా 558 మార్కులు సాధించిన విద్యార్థి ప్రణయ్‌తో పాటు మొత్తం 10 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున చెక్కులను సంస్థ ప్రతినిధులు అక్రమ్, ఇమ్రాన్, మోహన్, సందీప్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణమూర్తి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కాల్‌రైట్ సంస్థ పాఠశాలను దత్తత తీసుకుని మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రతి ఏడాది ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి..!

## -- జిల్లా వ్యవసాయ అధికారిణి, స్వరూప రాణి

## -- రామవరం రైతు వేదికలో వ్యవసాయంపై అవగాహన

హుస్నాబాద్ జూన్, 16 (ప్రజాదర్బార్): అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి స్వరూపారాణి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న అనుభవజ్ఞులైన రైతులు పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై తమ అనుభవాలను పంచుకున్నారు. ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం తదితర ప్రకృతి సిద్ధమైన ద్రావణాల తయారీ విధానం, ఉపయోగాలను ఆమె వివరించారు. అంతేకాకుండా రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి స్వరూప రాణి మాట్లాడుతూ, పర్యావరణ హితమైన పద్ధతులను అవలంబిస్తున్న రైతులను అభినందించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడి, రసాయన రహిత పంటలు పండుతాయని తెలిపారు. రైతులు యూరియా యాప్‌లో బుకింగ్ చేసుకుని మాత్రమే యూరియా తీసుకోవాలని, యాప్‌లో ఏదైనా సలహాలు, సూచనల నిమిత్తం వ్యవసాయ శాఖ నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ



అధికారులను సంప్రదించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, వ్యవసాయాన్ని స్థిరంగా మార్చేందుకు రైతు నేస్తం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. జ్ఞానాన్ని పంచుకునేందుకు రైతు వేదికలను వినియోగించుకోవాలని, తెగుళ్ల నివారణకు జీవామృతం, నీమాస్త్రం వంటి తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత, కుందన్‌వానిపల్లి సర్పంచ్ పొన్నాల వెంకమ్మ, ఎఫ్‌పీఓ చైర్మన్ స్వామి రెడ్డి, ఫెర్టిలైజర్ డీలర్లు మరియు రైతులు శంకర్, కర్ణాకర్, సమ్మయ్యరైతులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు..

## -భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తాం అన్నా జిల్లా కలెక్టర్ రాజర్షి షా-డిఫెన్స్‌కు 1,500 ఎకరాలు.. రన్‌వే విస్తరణకు మరో 80 ఎకరాలు-ఎంపీ, ఎమ్మెల్యే, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష..





ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 16: ఆదిలాబాద్ జాయింట్ యూజర్ (డిఫెన్స్-సివిల్) ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో చేపడతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, బెంగళూరుకు చెందిన ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు, రాష్ట్ర సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డితో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన, మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, రన్‌వే విస్తరణతో పాటు సాంకేతిక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చర్యలను వేగవంతం చేశామన్నారు. ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని, అదనంగా డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎయిర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) కోసం 1,500 ఎకరాలు, సివిల్ ఏవియేషన్ రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను కేటాయించేందుకు ప్రాథమిక ఆమోదం లభించిందని వివరించారు. జియో కోఆర్డినేట్ల ఆధారంగా భూసేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేసిన కలెక్టర్, సీఎంఓ కార్యాలయం, ప్రజాప్రతినిధుల సూచనల మేరకు త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి రక్షణ శాఖ, ఎయిర్‌పోర్ట్ అథారిటీకి భూములను అప్పగిస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సివిల్ ఏవియేషన్‌తో పాటు డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావడం ప్రజలకు ఒక చారిత్రాత్మక అవకాశమని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన లొకేషన్ల పరిశీలన విజయవంతంగా పూర్తయిందని ఎంపీ గోడం నగేష్ తెలిపారు. గత మార్చిలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డిలతో ఈ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించామని, మే 15న కేంద్ర ఉన్నతస్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించిందని గుర్తుచేశారు. రక్షణ శాఖ కోరిన 1,500 ఎకరాల భూమి సేకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లా అధికారులతో కలిసి మ్యాప్‌ల ఆధారంగా మైక్రో లెవెల్ సమీక్ష నిర్వహించామని, ప్రాజెక్టు వేగవంతానికి నేటి సమావేశం కీలక ముందడుగు అని పేర్కొన్నారు. జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై నేటి సమావేశంతో స్పష్టత వచ్చిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 1,840 ఎకరాలు అవసరమవుతాయని, ఇందులో 1,500 ఎకరాలను రక్షణ శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. ఇప్పటికే 360 ఎకరాలు రక్షణ శాఖ పరిధిలో ఉండగా, రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను సేకరించాల్సి ఉందన్నారు. గతంలో జారీ చేసిన 700 ఎకరాల జీవో ప్రకారం పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 800 ఎకరాల అనుమతుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని చెప్పారు. తదుపరి విధానపరమైన నిర్ణయాల కోసం త్వరలో ఎంపీ నేతృత్వంలో ఢిల్లీలో ఉమ్మడి సమావేశం జరగనుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్‌లతో చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ఆదిలాబాద్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందని, జిల్లా అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుకోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశం, క్షేత్రస్థాయి పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్. రాజేశ్వర్, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు జేపీ సబర్వాల్, ఎస్.జి. హెగ్డే, ఎస్.కె. రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, తహశీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ప్రియదర్శిని లియూరియా విక్రయాలు ఇకపై ఫర్టిలైజర్ యాప్




శాయంపేట, ప్రజాదర్బార్ జూన్ 16: ఖరీఫ్-2026 సీజన్‌లో యూరియా విక్రయాలను పూర్తిగా ఫర్టిలైజర్ యాప్ ద్వారా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రియదర్శిని తెలిపారు. మంగళవారం మండలంలోని కొప్పుల గ్రామంలో ఉన్న హెచ్‌ఏసీఏ ఫర్టిలైజర్స్, రైతు మిత్ర ఫర్టిలైజర్స్, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలను ఏఈఓ అన్వేష్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ-పీఓఎస్ స్టాక్, భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలను పరిశీలించి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. అన్ని ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా ఫర్టిలైజర్ యాప్ ద్వారానే జరగాలని, నిబంధనల ఉల్లంఘనకు అవకాశం ఇవ్వొద్దని ఆదేశించారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న యూరియా ఇతర అవసరాలకు మళ్లిపోకుండా, నిజమైన రైతులకు మాత్రమే అందేలా చేయడమే యాప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రైతులు ఇంటి నుంచే యాప్‌లో యూరియా బుక్ చేసుకుని, 48 గంటల లోపు బుకింగ్ ఐడీ, ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌బుక్ చూపించి ఎరువులను పొందవచ్చన్నారు. ఫర్టిలైజర్ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో తెలుగు, ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉందని, రైతులు తమకు అనుకూలమైన భాషను ఎంపిక చేసుకుని ఉపయోగించుకోవచ్చని వివరించారు. రైతులు తమ భూ విస్తీర్ణానికి అనుగుణంగా రెండు లేదా మూడు విడతలుగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. కౌలు రైతులు ముందుగా యాప్‌లో నమోదు చేసుకుని అనంతరం యూరియా బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు శాయంపేట రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రియదర్శిని, ఏఈఓ జ్యోష్ణ ఆధ్వర్యంలో సర్పంచులు, యువత, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పెద్దకోడేపాక క్లస్టర్‌లో ఏఈఓ అన్వేష్, ప్రగతి సింగారం క్లస్టర్‌లో ఏఈఓ సానియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఫర్టిలైజర్ యాప్‌లో లాగిన్ సమస్యలు లేదా మొబైల్ నంబర్ అప్‌డేట్ అవసరమైతే తమ క్లస్టర్‌కు చెందిన ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. యూరియా బుకింగ్, సాంకేతిక సహాయం, ఇతర వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800-123-7157ను పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## నేడు ఖమ్మం జిల్లాకు కేటీఆర్

తిరుమలాయపాలెం జూన్ 16 ప్రజాదర్బార్ న్యూస్ భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణలో భాగంగా పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) బుధవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న తెలిపారు. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు తాతా మధుసూదన్‌తో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్డులో ఉన్న శ్రీహర్ష కన్వెన్షన్‌లో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెప్పారు. పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని ప్రతి బూత్ నుంచి ఇద్దరు చొప్పున, ప్రతి గ్రామపంచాయతీ నుంచి ముగ్గురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాషబోయిన వీరన్న ఒక ప్రకటనలో కోరారు.

# బేటీ బచావో బేటీ పడావో, --మహిళల చట్టాల పైన అవగాహన మరియు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహణ



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జూన్ 16.జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఘనపూర్ మండలం, ధర్మరావుపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మరియు జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి సూచనల మేరకు బేటీ బచావో బేటీ పడావో అవగాహన మరియు అక్షరాభ్యాసం కార్యక్రమంఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ప్రతి బిడ్డకు ప్రాథమిక హక్కు అని, బాలురు -- బాలికలు అనే తేడా లేకుండా ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. బాలికల విద్య కుటుంబాభివృద్ధికి, సమాజ పురోగతికి బలమైన పునాది అని పేర్కొన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఇంచార్జి మిషన్ కోఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ మహిళల సాధికారత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్యాభివృద్ధి మరియు మహిళల భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. అలాగే మహిళలు మరియు బాలికల కోసం అందుబాటులో ఉన్న 181 మహిళా హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు మరియు 14567 సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ సేవలను అవసరమైన సందర్భాల్లో వినియోగించుకోవాలని తెలిపారు. జెండర్ స్పెషలిస్ట్ శ్రీమతి అనూష కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా బేటీ బచావో బేటీ పడావో వంటి పథకం బాలికల విద్య, భద్రత మరియు ఆర్థిక భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. కుటుంబాల్లో బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు సూపర్వైజర్ శ్రీమతి లక్ష్మి అమ్మ మాట -- అంగన్వాడి బాట కార్యక్రమం ద్వారా మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది క్రిష్ణ, అనూష, సురేష్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా క్రీడల అధికారిగా దయానంద్ రెడ్డి..



ఆదిలాబాద్ టౌన్ ప్రజాదర్బార్ జూన్ 16: ఆదిలాబాద్ జిల్లా నూతన యువజన, క్రీడల అధికారిగా ఏ.దయానంద్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన పూలమొక్కను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా క్రీడల అధికారికి శుభాకాంక్షలు తెలుపుతూ, శాఖ కార్యకలాపాలను పారదర్శకతతో, సమర్థవంతంగా విధులను నిర్వహించాలని సూచించారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన దాతలు

ప్రజాదర్బార్ న్యూస్/జనగామ రూరల్:మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన గుర్రం సాయమ్మ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకుని పలువురు దాతలు మానవతా దృక్పథంతో స్పందించి,వారికి ఆర్థిక,వస్తు సహాయాన్ని అందించారు.కారింగుల వెంకట్రామిరెడ్డి చిన్న కుమార్తె శ్రీమతి కవితా రెడ్డి స్పందించి, సాయమ్మ కుటుంబానికి ఒక నెలకు సరిపడే నిత్యావసర వస్తువులను అందజేశారు.అలాగే గ్రామ 6వ వార్డు సభ్యురాలు దండ్ల లతాకృష్ణ తమ వంతు సహాయంగా 25 కిలోల బియ్యం బ్యాగును అందజేశారు.ఈ సందర్భంగా సహాయం అందుకున్న గుర్రం సాయమ్మ కుటుంబ సభ్యులు,ఈ క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచిన దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలోని పేద, అవసరమైన కుటుంబాలకు సహాయం అందించేందుకు ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికీ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో వాసవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మద్దోజు రవితేజ,గానుగుపహాడ్ 3వ వార్డు సభ్యులు గంధమల్ల సదానందం,ఇరుగు వంశీ తదితరులు పాల్గొని సహాయ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## సోయా పంటకు ఎస్.ఎస్.పి ఎరువు

# అధిక దిగుబడిని ఇస్తుంది: ఏఈఓ సంతోష్



కంగ్టి,జూన్16(ప్రజా దర్బార్) భీమ్రా గ్రామము లో మంగళవారం పొలం సంరక్షణ కార్యక్రమం ఏఈఓ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.రైతులకు ఎరువుల వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోయాబీన్ (సోయా) పంటకు డిఏపి (డయామ్మోనియం ఫాస్ఫేట్) ఎరువుకు బదులుగా ఎస్.ఎస్.పి (సింగిల్ సూపర్ ఫాస్ఫేట్) ఎరువును అద్భుతమైన ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చని సోయా వంటి నూనెగింజల పంటలకు డి.ఏ.పి కంటే ఎస్.ఎస్.పి వాడడమే ఎక్కువ లాభదాయకమని తెలిపారు. డి.ఏ.పి కి బదులు ఎస్.ఎస్.పి ఎందుకు వినియోగించాలో తెలిపారు. సల్ఫర్ (గంధకం) లభ్యత సోయాబీన్ ఒక నూనెగింజ పంట. నూనె శాతం పెరగడానికి, గింజ గట్టి పడడానికి సల్ఫర్ చాలా అవసరం అని ఎస్.ఎస్.పి ఎరువులో 11% సల్ఫర్ ఉంటుంది, ఇది డి.ఏ.పి లో అస్సలు ఉండదని కాల్షియం లభ్యత: ఎస్.ఎస్.పి లో 19% కాల్షియం ఉంటుంది. ఇది మొక్క వేరు వ్యవస్థ బలంగా పెరగడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుందని డి.ఏ.పి తో పోలిస్తే ఎస్.ఎస్.పి ధర చాలా తక్కువ. అని సూచించారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బాబు, రైతులు అవిటి బాబు, కాశీనాథ్, పండరి, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణంలో మరో శుభఘట్టం శృంగేరి జగద్గురువుల ఆశీస్సులతో నేడు కళాపకర్షణ మహోత్సవం.

కాళేశ్వరం,జూన్16,ప్రజాదర్బార్: దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న మహాదేవపూర్ మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణంలో భాగంగా భక్తజనం ఎదురుచూస్తున్న కళాపకర్షణ కార్యక్రమం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. శృంగేరి జగద్గురువుల దివ్య ఆశీస్సులతో, వారి శిష్య బృందం చేతుల మీదుగా నేటి ఉదయం 8:15 గంటలకు ఈ పవిత్ర కార్యక్రమం నిర్వహించబడనుంది. నేటి ఉదయం 5:00 నుండి 8:00 గంటల వరకు ప్రాయశ్చిత్త హోమాలు, కళాపకర్షణ విధి శాస్త్రోక్తంగా జరుగనున్నాయి. కార్యక్రమం అనంతరం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ ఆదిముక్తీశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బాలాలయ వేదికపై పవిత్ర కలశాలను ప్రతిష్టించనున్నారు. ఆలయ పునర్నిర్మాణానికి ఇది ఒక ముఖ్య ఘట్టంగా నిలవనుంది.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మంచి చేసే విధంగా కృషి చేస్తుంది
# యూరియా మన జిల్లాలో కావలసినంత అందుబాటులో ఉంది

ఆర్మూర్ జూన్ 16 (ప్రజాదర్బార్ ) ఆర్మూర్ నియోజకవర్గం లో మంగళవారం నాడు నందిపేట్ మండల కేంద్రంలో ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు నందిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి నందిపేట్ రైతు నిన్న నందిపేట్ మండల కేంద్రంలో రైతులు అని చెప్పి రైతుల ముసుగులో యూరియా పంపిణీ గురించి దర్న నిర్వహించిన బీఆర్ఎస్,బీజేపీ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది.ఎందుకంటే రైతులారా ఒక్కసారి ఆలోచించండి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకి ఉచిత విద్యుత్తు,రైతు భరోసా,రుణమాఫీ,రైతుల కు వ్యవసాయ బీమా,500 రూపాయల బోనస్,భూభారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు.నిరుపేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్,ఉచిత బస్ మహిళలకు,ఇందిరమ్మ ఇళ్ల,500 ఎల్పీజీ సిలిండర్లు,అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చి సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.ప్రభుత్వం యూరియా యాప్ ద్వారా చిన్న సన్నకారు రైతులకు యూరియా సక్రమంగా అందడానికి యూరియా ఇండస్ట్రియల్ అవసరాలకు వెళ్లకుండా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈ యాప్ తీసుకొచ్చిందని తెలిపారు.రాష్టంలో యూరియా యప్ ప్రారంభించగానే నిజామాబాద్ జిల్లాలో సుమారు 3 లక్షల మంది రైతులు ఉంటే ఒక్క లక్ష ఏభై వేల మంది రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేశారు.నందిపేట్ మండలంలో ఈ రోజు వరకు 19000 వేయిల మంది రైతులు యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేశారు. ఈ యాప్ ద్వారా తెలంగాన రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లా రైతులు అత్యధికంగా కొనుగోలు చేశారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, వీసీ ద్వారా తెలిపారు.ముఖ్యంగా నందిపేట్ మండల రైతులు ఒక్కసారి ఆలోచించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మన మండలంలో ఆనాడు జల యజ్ఞంలో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టం ద్వారా ఎనిమిది చిన్న ప్రాజెక్టులు గుత్ప లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించి మన ఉమ్మడి




మండలాన్ని సస్యశ్యామలం చేశారు.ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రైతుకి భూమి ఉన్న వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది కావున రానున్న రోజుల్లో కూడా భూభారతి ద్వారా సదాబైనమాలకు పట్టాలు మంజూరు చేసి రైతులకు మంచి చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది.కావున రైతులు సంయమనం పాటించి మనకు సరిపడా యూరియా మన జిల్లాలో అందుబాటులో ఉంది కాబట్టి మనం రాజకీయనాయకులు చెప్పే మాటలు నమ్మి రైతులు సమయం వృథా చేసుకోకుండా ఉండాలి అని మనవి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పీఏసీఎస్ చైర్మన్ మీసాల సుదర్శన్, పిప్పర సాయారెడ్డి, నందిపేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎర్రం లింగం, పెంట ఇంద్రుడు,ఐలాపూర్ సర్పంచ్ మీసాల లక్ష్మి నారాయణ, వన్నెల్ సర్పంచ్, చిన్నయ్య, దమ్మాయి శ్రీను,కాంతం చిన్నయ్య,ఆర్మూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్,ఉపాధ్యక్షులు ఎడ్డిగారి నిఖిల్,గాదె శ్రీను,మల్కా గంగారెడ్డి,నసీర్,మన్నె సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభానికి ముమ్మర ఏర్పాట్లు.: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ప్రజాదర్బార్, గంగాధర :గంగాధర:గంగాధర మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే తరగతులు నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రస్తుతానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంపై అదనపు తరగతి గదులను నిర్మించాలని నిర్ణయించారు. ఈ విషయమై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్‌తో ఫోన్ లో మాట్లాడారు. తక్షణమే గదుల నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .అనంతరం, డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణం కొరకు మండల పరిధిలోని మధురానగర్‌లో అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగాధర ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కళాశాల భవన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.



# వరల్డ్ నో టొబాకో డే అవగాహన ర్యాలీ

## - పొగాకుతో ప్రాణాంతక వ్యాధులు - డి ఎం హెచ్ ఓ డా గోపాల రావు

ములుగు, జూన్ 16(ప్రజాదర్బార్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన" వరల్డ్ నో టొబాకో డే- " ర్యాలీని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాల్ రావు మాట్లాడుతూ నికోటిన్ పొగాకు వ్యసనం వల్ల అనేక మంది ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. 2026 వరల్డ్ నో టొబాకో డే ప్రోగ్రాం థీమ్ అని, పొగాకు వద్దు – ఆరోగ్యవంతమైన జీవితం ముద్దు అని ప్రజలలో సిబ్బంది చైతన్యాన్ని తీసుకురావలనీ వైద్య ఆరోగ్యశాఖ గ్రామాలలో పొగాకు సిగరెట్ బీడీ గుట్కా లాంటివి వాడకం మూలంగా క్యాన్సర్ గుండె జబ్బులు ఊపిరితిత్తుల వ్యాధులు స్ట్రోక్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని ప్రజలకు అవగాహన కల్పించాలని యువత పిల్లలు పొగాకు బారిన పడకుండా చూడాలని ఇప్పటికే వాడుతున్న వారిని మాన్పించాలని ధూమపానం చేసే వారికి




కలిగే ఆరోగ్య సమస్యలు వారికే కాకుండా చుట్టూ ఉన్న కుటుంబ సభ్యులు పిల్లలు పరోక్షంగా అనారోగ్య సమస్యల పాలవుతారని వివరించారు. పొగాకు వాడడం మూలంగా ఆర్థిక పర్యావరణ నష్టంతో పాటు వ్యక్తిగతంగానే కాకుండా దేశ ఆర్థికంగా కూడా నష్టం వాటిల్లుతుందని దానితోపాటు పర్యావరణ హాని కూడా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రంజిత్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగ గణేష్ ,క మ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు డిపి ఏమో సాంబయ్య, ఎన్ సి డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, డిస్టిక్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బేల ప్రాథమిక పాఠశాలలో బడిబాట..

బేల, ప్రజాదర్బార్ జూన్ 16:బేల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య, రాత పుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మహాలక్ష్మి, బేల సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో మహేష్ కుమార్, బేల కాంప్లెక్స్ హెచ్ఎం కొమ్ము కృష్ణకుమార్ హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, మెరుగైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.



# మెచ్చా జన్మదిన వేడుకలతో గులాబీమయమైన పేట

## - 47 ఫ్లెక్సీలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బిఆర్ఎస్ నేత కాసాని చంద్రమోహన్- బీఆర్ఎస్ శ్రేణుల్లో అంబరాన్నంటిన సంబరాలు



అశ్వారావుపేట, ప్రజాదర్బార్ జూన్ 16 అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం గులాబీ రంగులతో కళకళలాడింది. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించాయి. బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తల ఉత్సాహంతో సందడిగా మారింది. స్థానిక ఓల్డ్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలకు మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై మెచ్చా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాసాని చంద్రమోహన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ ఎమ్మెల్యేపై తన అభిమానాన్ని చాటుకుంటూ ఆయన సొంత వ్యయంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, సెంట్రల్ లైటింగ్ వాల్స్‌పై మొత్తం 47 ప్రత్యేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. దీంతో ఎటు చూసినా మెచ్చా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కనిపించిన ఫ్లెక్సీలు పట్టణానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. ఈ ఏర్పాట్లు స్థానికంగా విశేష చర్చనీయాంశంగా మారాయి. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన కాసాని చంద్రమోహన్, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం మెచ్చా నాగేశ్వరరావు చేసిన సేవలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేసి అశ్వారావుపేటలో బీఆర్ఎస్‌ను మరింత బలంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు , "బీఆర్ఎస్ పార్టీ జయహో" అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.

## ఎరువులు,విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్ 16(ప్రజాదర్బార్) ఎరువులు, విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ దీపక్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధనలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల పట్టిక, నిలువల రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు. డీలర్లు అక్రమాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులు అధిక శాతంలో పాఠశాలకు హాజరయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అదేవిధంగా పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వినయ్ కుమార్ లు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య గ్రామ సర్పంచి కొండలరావు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా దర్బార్) ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని యంగంపల్లి గ్రామ సర్పంచ్ కొండలరావు పేర్కొన్నారు. మంగళవారం తాడూరు మండల పరిధిలోని యంగంపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగాఅందిస్తున్నపాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట వేస్తోందని,అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైనఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్, పాఠశాల యూనిఫాం,నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోచేర్పించాల నిసూచించారు. దీంతో పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గడుసు జ్యోతి మాట్లాడుతూ,లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు పాఠశాలల్లో చదివించినప్పటికీ పిల్లలకు సమాజంపై సమగ్ర అవగాహన పెరగడం లేదన్నారు. చదువుతో పాటు మానసికవికాసం,ఆటలు, పాటలు,సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలను ఉత్తేజపరచి మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సత్యం,గ్రామ కార్యదర్శి నర్సింహులు,గ్రామ పెద్దలు శంకర్ గౌడ్,అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆశా వర్కర్,నాగమ్మ తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కంకల్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాల నోట్ బుక్కుల పంపిణీ

మునిపల్లి, జూలై 16 ( ప్రజాదర్బార్ ) కంకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం లో పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ల ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మాధురి, నాయకులు నాగేష్, ఆధ్వర్యంలో మంగళవారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యతో పాటు అహ్లాదకరమైన వాతావరణంలో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు సమయపాలన పాటించే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ అఫ్జర్ వార్డు మెంబరు జమీర్ , నాయకులు గౌసోద్దీన్ , ఉపాధ్యాయులు ఉమేష్ అజారుద్దీన్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సమస్యలు పరిష్కరిస్తాం

వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్16(ప్రజాదర్బార్)73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా నిధులు మళ్ళించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపల్ వెంకట్ అన్నారు. మంగళవారం అనంతగిరి హరిత రిసార్ట్ లో ఏర్పాటు చేసిన నూతన సర్పంచులు సంఘం జిల్లా కార్యవర్గము ఏర్పాటు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్పంచ్ లకు ఆరోగ్య భద్రత కార్డు కల్పించి పది లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, అదేవిధంగా ఆరోగ్య భద్రత కార్డుతో పాటు సర్పంచులు గౌరవ వేతనం నెలకు రూ.25 వేలు అందించాలని అన్నారు. అదేవిధంగా మండల సమావేశాలకు వెళ్లే సర్పంచులకు 1000 రూపాయల టీఏలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా సంవత్సరం 25 లక్షల ప్రత్యేక నిధులు ప్రతి జీపి కి చెల్లించాలన్నారు. ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దుచేసి సర్పంచుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరిగేలా చూడాలన్నారు. గ్రామపంచాయతీలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు సర్పంచుల సమక్షంలో జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి సమక్షంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బోయిని రాములు,ప్రధాన కార్యదర్శిగా సామాని నాగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రమీల, యాదవ రెడ్డి,దుబ్యా నాయక్, గౌరవ అధ్యక్షులుగా ఛాంబన్ కుమార్, కార్యదర్శులుగా కరణం రాధ,లక్ష్మణ్ గౌడ్, శ్రీకాంత్,మచెందర్ రెడ్డి, కోశాధికారిగా రవీందర్ పవర్, గౌరవ సభ్యులుగా రవీందర్ నాయక్ ,మానెమ్మ,అశోక్ వెంకటరామ్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బోయిన రాములు మాట్లాడుతూ... రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తనను నియమించినందుకు చింపుల సత్యనారాయణ రెడ్డికి, రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ ,జిల్లాలోని సర్పంచ్లకు ధన్యవాదాలు తెలియజేశారు. సర్పంచుల సమస్యల పరిష్కారము కోసం పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

# కాళేశ్వర క్షేత్రానికి కొత్త కళ

## -మాస్టర్ ప్లాన్‌లో దర్శనమిచ్చిన దివ్య ఆలయ రూపం

కాళేశ్వరం,జూన్16,ప్రజాదర్బార్: దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి క్షేత్రం త్వరలో పూర్తిగా నూతన శోభ సంతరించుకోనుంది. కాళేశ్వరం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపడుతున్న ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా రూపొందించిన నిర్మాణ నమూనా చిత్రం భక్తులను ఆకట్టుకుంటోంది. కాళేశ్వరం రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా విరాజిల్లనుందనడంలో సందేహం లేదు. చిత్రంలో ప్రధాన గోపురం ఎంతో ఎత్తుగా, శిల్పకళా సౌందర్యంతో కనువిందు చేస్తోంది. ద్రావిడ శైలి నిర్మాణం, చెక్కడాలు, గోపురాల వరుస క్షేత్రానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేలా ఉన్నాయి. ఆలయం చుట్టూ విశాలమైన ప్రదక్షిణ మార్గం, పచ్చని చెట్లు, చక్కగా తీర్చిద్దిన లాన్‌లు భక్తులకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందించనున్నాయి. పాదచారుల మార్గాలు, ఓపెన్ స్పేస్‌లు భక్తుల రద్దీని సులభతరం చేసేలా రూపొందించారు. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు, మండపాలు, ధ్వజస్తంభం, యాగశాలలు అన్నీ ఒకే చోట చక్కగా అమర్చబడ్డాయి. సాయంత్రం దీపకాంతుల్లో ఆలయం మరింత దివ్యంగా కనిపించనుంది. విశాలమైన ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలం, పచ్చదనంతో కూడిన ప్రాంతాలు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకునేలా ప్లాన్ చేశారు. కాళేశ్వరం మాస్టర్ ప్లాన్ పూర్తయితే ఈ క్షేత్రం తెలంగాణకు ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మారడం ఖాయం. పునర్నిర్మాణం పూర్తయిన తర్వాత కాళేశ్వరం రూపం ఇలాగే ఉండబోతుందని అధికారులు తెలిపారు.



# కుల్కచర్ల నూతన తహసీల్దార్ పురుషోత్తంకు కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం



కుల్కచర్ల,జూన్ 16(ప్రజాదర్బార్) వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పురుషోత్తం ను కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని కోరుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శక పరిపాలన అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ... ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి,కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ 2 అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్,గిరిజన విభాగం అధ్యక్షుడు రాంచందర్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో మాజీ కార్పొరేటర్ స్టాండింగ్ నెమలి సురేష్ 56వ జయంతి వేడుకలు

నాచారం, 16 జూన్ ( ప్రజాదర్బార్ ) మల్లాపూర్ మాజీ కార్పొరేటర్ దివంగత నెమలి సురేష్ 56 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెమలి సురేష్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు ఘన నివాళులు అర్పించారు. ప్రజా సేవకు అంకితభావంతో జీవితాంతం పనిచేసిన సురేషన్న సేవలను నాయకులు,అభిమానులు, స్థానిక ప్రజలు స్మరించుకున్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచి, అందరి మన్ననలు పొందిన సురేష్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. "పదవులు శాశ్వతం కావు... కానీ ప్రజల కోసం చేసిన సేవ శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతుంది,నెమలి సురేష్ అన్నగారి జీవితం ప్రజాసేవకు చిరునామా.ఆయన ఆశయ సాధనే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి." అని పిలుపునిచ్చారు. జోహార్ సురేషన్న.... మీ సేవలు చిరస్మరణీయం....మీ జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమలిరవికుమార్,. వీరస్వామి,సీతాలవీర స్వామి, పీ.జీ.సుధర్శన్,దంతూరి రాజు గౌడ్,సద్గుణరావు,అనిల్ జైన్, పీఆర్.మోహన్,కోయ లకొండ రాజేష్,నెమలి శ్రావణ్,సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,చారి,కాటం గౌడ్,నెమలి సందీప్, వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్,విజయ్ రెడ్డి,యాదగిరి,జహంగీర్,సురేష్, నవీన్ అలాగే సూర్యచంద్ర యూత్ సభ్యులు,అభిమానులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు,వివిధ డివిజన్ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సురేషన్న గారికి ఘనంగా నివాళులర్పించారు.



# అమ్మ మాట -- అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహణ

కొడిమ్యాల /జగిత్యాల/ జూన్ 16: (ప్రజా దర్బార్ ) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయిపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఈరోజు "అమ్మ మాట -- అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ, 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్య అందించడంతో పాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, అంగన్వాడి టీచర్లు సునీత, వెంకటరమణ, ఆనంద తదితరులు పాల్గొన్నారు.



# దంతాలపల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

శివ్వంపేట, జూన్ 16 ( ప్రజా దర్బార్ ) : మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నాడు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బుచ్చా నాయక్, స్థానిక సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్, మాట్లాడుతూ.ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరై విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత సంవత్సరం ప్రభుత్వ పాఠశాల లు ప్రారంభమైన సందర్భంగా ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చక్కని భోజన అందించాలని ఆయన ఆదేశించారు. తాను కూడా పాఠశాలల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తారని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఉపాధ్యాయులందరూ చక్కగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించి నష్టపోవద్దని ఆయన సూచించారు.



# కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల వల్ల మూడోసారి అధికారం

### మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా దర్బార్) గత 12 సంవత్సరాలుగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల వల్ల కేంద్రంలో మూడుపర్యాయాలువరు సగాఅధికారంలోకి రావడంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావడం జరిగిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు సందర్భంగా 12 సంవత్సరాల పాలన బుక్కు రిలీజ్ చేస్తూ ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ క్షేత్రస్థాయి నుండి గుజరాత్ ముఖ్యమంత్రిగా దేశ ప్రధానిగా అంచలంచలుగా ఎదిగారని వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రపంచంలో దృష్టిని ఆకర్షించడం జరిగిందని తెలిపారు. దేశంలో తొమ్మిది కోట్ల మందికి అటల్ పెన్షన్ పేరుతో పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు 58 కోట్ల మందికి బ్యాంకులలో జానదన్ ఖాతాలను తెరవడం జరిగిందని వివరించారు 10.5 కోట్ల మందికి ఎల్ ఉజ్వల పథకం ద్వారా సిలిండర్లను మంజూరు చేయడం జరిగిందని 15.85 కోట్ల ప్రజలకు త్రాగునీటి కనెక్షన్లు 5.46 కోట్ల శిశువులకు ఉచిత టీకాలను వేయించడం జరిగింది తెలిపారు. 40 లక్షల సౌరశక్తి పై కప్పుల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు 44 కోట్ల మంది ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేసి మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు . ప్రధాని అవాజ్ యోజన ద్వారా నాలుగు కోట్ల మంది ప్రజలకు గృహ నిర్మాణాలకు నిధులను మంజూరు చేయడం జరిగిందని వివరించారు రాష్ట్రంలో దేశంలో బిజెపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో విజయం సాధిస్తామని భీమా వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిసి




మంత్రులతో నిధులను తరలించుకొని వస్తున్న ఇక్కడికి వచ్చి విమర్శిస్తున్నారని ఆరోపించారు సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేకమం ది దళిత మేధావులకు బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు సమావేశంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి ప్రసంగించగా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుపతిరెడ్డి గోరేటి నరసింహ గారు మహిళా నాయకులు బల్మూరు జానకి పద్మా యాదవ్ నాయకులు బి నరసింహ మధుసూదన్ జెట్టి వెంకటేష్ మంగ్యా నాయక్ రేనయ్య తిరుమల్ యాదవ్ తేజస్విని శశిరేఖ యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు

# సర్ ప్రక్రియపై అప్రమత్తం చేయాలి

## - బిఎల్‌ఏ లు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి:మంత్రి సీతక్క



ములుగు, జూన్ 16(ప్రజాదర్బార్): ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ లు), ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముకలాంటివారని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

ముఖ్యంగా యువత, మహిళలు, గిరిజనులు, అణగారిన వర్గాల ఓటర్ల నమోదు, తొలగింపుల ధృవీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణలో నిజమైన ఓటర్లు ఇబ్బందులు పడకుండా పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా నిలవాలని, బీఎల్‌ఏలు హ్యాండ్‌బుక్‌లోని మార్గదర్శకాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. “మనం బూత్‌లో గెలిస్తే రాష్ట్రంలో గెలిచినట్లే” అనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి,పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు,ముఖ్య కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### దంతాన్ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సిరి సీడ్స్ యాజమాన్యం చేయూత

శివ్వంపేట, జూన్ 16 ( ప్రజా దర్బార్ ) : మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దంతాలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల 50 మంది విద్యార్థులకు సిరి సీడ్స్ పరిశ్రమ యాజమాన్యం చేయూతనందించి అభినందనలు పొందింది. మంగళవారం నాడు దంతాన్పల్లి ప్రాథమిక పాఠశాలను సిరి సీడ్స్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాకేష్ రెడ్డి, సందర్శించి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ కిడ్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిరి సీడ్స్ ఎండి రాకేష్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. నేటి విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మీ అందరి కోరిక మేరకు దంతాన్పల్లి ప్రాథమిక పాఠశాలకు త్వరలో టీవీతోపాటు. వాటర్ ఫిల్టర్ తో పాటు. వాలంటీర్ను కూడా నియమించేందుకు కృషి చేస్తానని రాకేష్ రెడ్డి, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం. పాఠశాల చైర్మన్ భవాని,ఉపాధ్యాయురాలు కవిత,సిరి సీడ్స్ ఎండి రాకేష్ రెడ్డి, హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం..

### - ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజ కొన్నాం:- మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి..



ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 16 : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజ కొన్నాం.. రైతుల ప్రయోజనాల కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన తెలిపారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు..రైతు బిడ్డగా రైతులు ఎదుర్కొనే సమస్యలు తనకు బాగా తెలుసని పేర్కొన్న ఆయన, గతంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సీజన్‌లో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 7,680 మంది రైతుల నుంచి 2,23,675 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సుమారు 83 కోట్ల రూపాయల చెల్లింపులు రెండు రోజుల అనంతరం రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. శనగల కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. త్వరలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి రైతుల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సహకరిస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా గారికి నా తరుపున, రైతుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా సెక్యూరిటీ పరంగా సహకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ట్రాన్స్పోర్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోళ్ళ విషయంలో తన వెన్నంటి వున్నా మార్క్ఫెడ్ డిఎం మహేష్, జిల్లా మార్కెట్ అధికారి గజానంద్, మార్కెట్ కమిటీ అధికారులకు, మార్కెట్ కమిటీ సభ్యులకు, సొసైటీ చైర్మన్ లకు సీఈఓ లకు, హమాలీలను సమకూర్చిన ముఖద్దంలు హైమద్, మనోజ్ లకు, ట్రాన్స్పోర్ట్ మరియు , లారీ యజమానులకు శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జొన్నల కొనుగోళ్ళ విషయంలో నాకు సహకరించిన రైతులు రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు తాటి అశోక్, మూడెల పోశెట్టి, నాయకులు రేండ్ల రాజన్న, మోసిన్, అట్ల గోవర్దన్ రెడ్డి, అలీం, శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్.



గద్వాల క్రైమ్ జూన్16( ప్రజా దర్బార్): జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఎమ్.ఏ. సమద్, ఏ.ఎస్సై గత సంవత్సరంలో మే నెలలో దురదృష్టవశాత్తు రోడ్ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చనిపోయిన ఏ.ఎస్సై భార్య సజిదా సుల్తానా గారికి 5,00,000/ – రూపాయల చెక్ ను మంగళవారం రోజు మధ్యాహ్నం జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐ.పి.ఎస్. అందజేశారు. చీఫ్ ఆఫీస్ వెల్ఫేర్ గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ లో భ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ సహాయం వారి కుటుంబానికి కొంత భరోసానిస్తుందనీ, జిల్లా పోలీస్ శాఖ తరపున ఏఎస్సై కుటుంబానికి ప్రగాఢ సానుభూ తి తెలియజేస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. సతీష్ కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ బి. నాగమణి, జూనియర్ అసిస్టెంట్ గాయత్రి, మరియు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఎంఎ సమద్, భార్య సజిదా సుల్తానా పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు : జెర్రిపోతుల ధనంజయ



చండూరు జూన్ 16 (ప్రజా దర్బార్) మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌వీ. మల్లేశంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి ప్రకటించి అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందినీ, ఈనెల జూన్ 18 ,19 తేదీలలో మున్సిపల్ ఆఫీసుల వద్ద నిరాహార దీక్షలు చేయాలని,జూన్ 22వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. జూన్ 29, 30 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు మంత్రుల ఇండ్ల ముందు ధర్నాలు చేపట్టాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల మంది మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు పస్తులు ఉంటూ, అర్ధాకలితో జీవితాలు గడుపుతూ, అతి తక్కువ వేతనాలను పొందుతున్న కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 వ పిఆర్సి ప్రకటించి 26 వేల కనీస వేతనం అమలు చేయాలని కార్మిక సంఘాలు, కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడుతుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల ఆక్రందనలు పట్టించుకోకుండా, కనీస వేతనం 26000 పెంచకుండా కేవలం 16 వేల 600 ఇస్తూ మున్సిపల్ కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడుతూ, కార్మికుల జీవితాలతో ఆదుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితులలో మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు పోరాట బాట పట్టాల్సి వచ్చిం దని అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిమాండ్లను జిల్లా పరిధిలో ఉన్న లోకల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జూలై 12న హనుమకొండలో జరుగు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో తదుపరి పోరాట కార్యక్రమం చలో హైదరాబాద్, సమ్మె గురించి చర్చించి ప్రకటించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలన్నింటిని మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని, స్థానిక సమస్యలను మునిసిపల్ అధికార వర్గం వెంటనే పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, సిఐటియు జిల్లా నాయకులు కత్తుల సైదులు, బీపంగి నాగరాజు, యాదయ్య, రేణుక,కలమ్మ, జంగమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గణపురం లో ఫర్టిలైజర్ షాపులలో పోలీసుల తనిఖీలు

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 16.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు, మంగళవారం సీసీఎస్ సిఐ రమేష్ ఆధ్వర్యంలో గణపురం మండలంలోని ఫర్టిలైజర్ షాపులలో సీసీఎస్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా షాపులలోని స్టాక్ రిజిస్టర్లు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. గడువు ముగిసిన విత్తన ప్యాకెట్లు, నకిలీ విత్తనాలు, విడి విత్తనాల విక్రయాలు చేయరాదని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని షాపు యజమానులకు సూచించారు. వ్యవసాయదారులను మోసగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా విత్తనాల విక్రయాలు నిర్వహించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. వ్యవసాయదారులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, అనుమానాస్పద విత్తనాల విక్రయాలపై సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.



## 5 లక్షల కుటుంబాలకు పైగా రేషన్ కార్డులు

# ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం

### 3.24 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం:ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొమ్మనబోయిన యాకయ్య జూన్ 16 (ప్రజాదర్బార్):; 10కే సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు వేయకుండా పేదలను నట్టేట ముంచిందని ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 లక్షల కు పైగా రేషన్ కార్డులు మంజూరు చేసి... మూడున్నర లక్షలు దాకా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఏకైక పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యలు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అభివృద్ధి, వానాకాలం సీజన్, సంక్షేమ పథకాల అమలు, జిల్లా ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు హాజరయ్యారు. వానాకాల వ్యవసాయ సన్నాహక మరియు అభివృద్ధి పథకాలు తదితరాంశాలు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్‌లి మాట్లాడుతూ వానాకాలానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల స్టాక్, సరఫరా, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కాలువలు, మిషన్ కాకతీయ పనుల పురోగతి. చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు వాతావరణ సమాచారం, సాగు సలహాలు ఎస్ఎంఎస్/వాట్సాప్ ద్వారా పంపే ఏర్పాట్లు చేయాలని అన్నారు. మండల స్థాయి రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించి అధిక లాభాలు కలిగిన పంటలు పండించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులు, కొత్త మెడికల్ కాలేజీ నిర్మాణం, ఓపి విభాగాల పనితీరుపై వైద్య ఆరోగ్య శాఖ పై వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రుల్లో కొత్త వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాల పనుల పురోగతి పరిశీలన. నాణ్యతతో త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఉన్న కొత్త మెడికల్ కాలేజీ భవనాలు, హాస్టళ్లు, ల్యాబ్‌ల పనులను వచ్చే అకడమిక్ ఇయర్‌లోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. ఔట్ పేషెంట్ విభాగాల్లో రోగులకు వేచి ఉండే సమయం తగ్గించడం, డాక్టర్ల హాజరు, మందుల స్టాక్‌పై చర్చ. 24/7 ఫార్మసీలు అందుబాటులో ఉంచాలని సూచన పరికరాలు సిబ్బంది, డయాలసిస్ యంత్రాల ఏర్పాటు, ఖాళీగా ఉన్న డాక్టర్/నర్స్ పోస్టుల భర్తీపై చర్యలు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత, బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై ప్రతి నెల సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరస్తుందని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రైతు బీమా, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, 6 గ్యారంటీల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు, జిల్లాలో మంజూరు అయిన సాంకేతిక కారణాలతో ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు ప్రస్తుతం ఉన్న జిల్లా ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వేగవంతమైన సేవలు అందించాలని, ఆస్పత్రిలో బీపీ మిషిన్లు అందుబాటులో ఉంచాలని, టిబి డయాలసిస్, గైనకాలజిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. వివో బిల్డింగ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ వైద్య విద్యార్థినిల కోసం దాతల సహకారంతో రవాణా సౌకర్యం కల్పించాలని, అందుకోసం రెడ్ క్రాస్ సొసైటీ వాళ్ళు కృషి చేయాలని అన్నారు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బయ్యారం మండలం నామాలపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టులో ఉందని అక్కడ ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌లి మాట్లాడుతూ "ప్రజారోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యత. ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికీ మర్యాదపూర్వకంగా, వేగంగా వైద్యం అందాలి. అభివృద్ధి పనుల్లో జాప్యం సహించం" అని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలపై మొదటి విడతలో లబ్ధిదారుల ఎంపికలో ఏ విధంగా నైతే అమలు జరిగి రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుందో అదేవిధంగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని అన్నారు..ఉన్న లబ్ధిదారులకు సంబంధించిన అన్ని అర్హతలు కలిగిన వారి నివేదికల ఆధారంగా పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు. మొదటి విడత లబ్ధిదారులకు వేగంగా ఇంటి నెంబర్ కేటాయించాలన్నారు. ఎంజిఎన్ఆర్ఇఎస్ పనులపై పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులు అందుకు చర్యలు తీసుకోవాలని, సాంక్షన్ అయిన పనులను త్వరగా పూర్తిచేయాలని, ఇంకా ఇతర పనులపై నివేదికలు ఇవ్వాలని అన్నారు. ప్రతి బుధవారం మండలాలలో జరిగే సమావేశాలకు ఖచ్చితంగా పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొని గ్రామాలలోని అభివృద్ధి పనులపై సమీక్షించాలని అన్నారు. ఈ నెల 18 వ తేదీ నుండి ప్రారంభమయ్యే వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో నర్సరీ ల ద్వారా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే బాగుంటుందని అన్నారు...నాటిన ప్రతి మొక్క బతికి ఉండే విధంగా ఏపుగా ఎదిగే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పించాలని అన్నారు. సన్న,పెద్దకారు రైతులను వారి భూమికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపే విధంగా చూడాలని అన్నారు. మంకీ ఫుడ్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు వర్షాకాలంలో దెబ్బతిన్న వాటికి భీమా అందించండం అదేవిధంగా ఇప్పుడు వచ్చే వర్షాకాలంలో తీసుకివాల్సిన జాగ్రత్తలపై వచ్చే వర్షపాతాలకు ప్రిపేర్ అయి ఉండాలని, వర్షాకాలం నేపథ్యంలో ప్రతి మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏవైతే వర్ష ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రాంతాలు, ఏవైనా ప్రమాదానికి దారి తీసే టువంటి స్థలాలను గుర్తించి నివేదికలను సమర్పించాలని అన్నారు..ఇటువంటి వాతావరణ పరిస్థితుల్లో ఎటువంటి చర్యలు తీసుకోవాలి...వలంటీర్లను యాక్టివ్ చేసి రెడీగా ఉండాలని ఎక్కువ పట్టణ ప్రాంతాల్లో ముంపు ప్రాంతాలు, పాత ఇండ్లను గుర్తించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.. అంతకు ముందు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అడిషనల్ డిఎంఈ డాక్టర్ శ్రీనివాస్ ప్రధాన ఆస్పత్రి అభివృద్ధిపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నారు, రోగులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు మందులు, సర్జికల్ సామాగ్రి కోసం, అదనపు నిధులు, అత్యవసర నిర్వహణ ఖర్చుల కోసం ఈ తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో కొనసాగుతున్న అంశంపై హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పురుషోత్తం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు, ఇప్పటికే అయిన వివరాలను లబ్ధిదారులకు అందిస్తున్నటువంటి నిధుల వివరాలు, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్న ఇండ్ల స్థితిగతులను వివరించారు, రాష్ట్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణంలో జిల్లా అత్యుత్తమ ఫలితాలు సాధించి పురోగతిలో ఉందని అందుకుగాను ప్రశంసాలు అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ, పురుషోత్తం, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు రాజేశ్వరి, గణేష్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కేవలం ప్రకాష్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వాహన తనిఖీలు

మహబూబునగర్, జూన్ 16( ప్రజాదర్బార్):రోడ్డు భద్రతను పెంపొందించడం, మోటారు వాహనాల చట్టం 1988 మరియు కేంద్ర మోటారు వాహన నియమావళి అమలును పటిష్ఠం చేయడం లక్ష్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మంగళవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమలు బృందాలు జిల్లా వ్యాప్తంగా మొత్తం 1069 వాహనాలను తనిఖీ చేయగా, నిబంధనలు ఉల్లంఘించిన ఆరు వాహనాలపై కేసులు నమోదు చేశారు. జిల్లాల వారీగా వివరాలు:డిటిసి మహబూబ్నగర్:మహబూబ్నగర్ జిల్లాలో 40 వాహనాలు తనిఖీ చేశారు. ఇలాంటి కేసులు నమోదు కాలేదు. డిటిసి నాగర్ కర్నూల్: నాగర్ కర్నూల్ జిల్లాలో 25 వాహనాలు తనిఖీ చేశారు అందులో నాలుగు వాహనాలపై కేసులు నమోదు చేశారు. డిటిసి వనపర్తి:వనపర్తి జిల్లాలో 52 వాహనాలు తనిఖీ చేయగా ఒక్క వాహనంపై కేసు నమోదు చేశారు. డిటిసి నారాయణపేట: నారాయణపేట జిల్లాలో 12 వాహనాలు తనిఖీ చేశారు. ఎలాంటి కేసులు నమోదు కాలేదు. డిటిఓ జోగులాంబ గద్వాల: గద్వాల జిల్లాలో 40 వాహనాలు తనిఖీ చేశారు. ఒక్క వాహనంపై కేసు నమోదు చేశారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 169 వాహనాలు తనిఖీ చేసి ఆరు కేసులు నమోదు చేశారు. తనిఖీల సందర్భంగా వాహనాల ఫిట్నెస్ రిజిస్ట్రేషన్ పర్మిట్ బీమా పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ డ్రైవింగ్ లైసెన్స్ . నిబంధనలు పాటించని వాహనాల పై మోటార్ వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. వాహన యజమానులు డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే పత్రాలు కలిగి ఉండాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, రవాణా శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రజల ప్రాణాలు ఆస్తుల రక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## కేశవరంలో డ్వాక్రా సంఘాల

# లావాదేవీలపై మహిళల నిలదీత...

శామీర్ పేట, జూన్16(ప్రజాదర్బార్):మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరంలో నిర్వహించిన గ్రామ సంఘం సమావేశంలో డ్వాక్రా మహిళలు సంఘాల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలపై వివోఏను నిలదీశారు. సంఘాల నిధుల నిర్వహణ, లావాదేవీల వివరాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాల ప్రయోజనాలకు విఘాతం కలిగే చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.




సంఘాల పాస్ పుస్తకాలు వివోఏ వద్ద ఎందుకు?
మహిళా సంఘాలకు సంబంధించిన బ్యాంకు పాస్ పుస్తకాలు, సంఘాల రికార్డులు వివోఏ వద్ద ఉంచడంపై మహిళలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంఘాల పుస్తకాలు సంబంధిత సభ్యుల వద్ద కాకుండా వివోఏ వద్ద ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.
అక్రమాలపై ఆడిట్ నిర్వహిస్తాం: ఏపీఎం మునిస్వామి సమావేశంలో మహిళలు చేసిన ఆరోపణలపై స్పందించిన ఏపీఎం మునిస్వామి సంఘాల లావాదేవీలపై సమగ్ర ఆడిట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఆడిట్ నివేదిక ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.మినీ బ్యాంకు జమలు అప్డేట్ కావడం లేదని ఆవేదన.మినీ బ్యాంకులో జమ చేసిన నగదు ఖాతాల్లో సకాలంలో అప్డేట్ కావడం లేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తమ పొదుపు నగదు వివరాలపై అనుమానాలువ్యక్తమవుతున్నాయని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.నాపై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు లేవు: వివోఏతనపై వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని వివోఏ సమావేశంలో వివరణ ఇచ్చారు. ఆరోపణలను నిరూపించే ఆధారాలు ఎవరి వద్దా లేవని పేర్కొన్నారు. విచారణకు పూర్తిగా సహకరిస్తానని,నిజానిజాలు బయటపడతాయని తెలిపారు.

# అన్యాయంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి..

## ఆపరేషన్ ఫెయిల్ చేసిన వైద్యురాలిపై కేసు నమోదు చేయాలి..

### జిల్లా ఎస్పీకి దళిత సంఘాల విజ్ఞప్తి, ఫిర్యాదు..



ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ జూన్ 16: జిల్లా కేంద్రంలోని శ్రీ రామ నర్సింగ్ డాక్టర్ శ్యామల రాణి సత్యనారాయణ. ఆపరేషన్ ఫెయిల్ చేసి వైద్యం వికటించి దళిత మాదిగ కులానికి చెందిన వాణిశ్రీ అనే ఓ గర్భిణీ స్త్రీ చావు బతుకుల్లో నాగపూర్ లో ట్రీట్మెంట్ జరుగుతున్న సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన వైద్యుల సంఘ బృందం, మాదిగ కుల సంఘ పెద్దలను పిలిచి వైద్య ఖర్చులకు 50% ఇస్తామని ఒప్పుకొని తిరిగి వారే బెదిరించి అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై విచారణ జరిపించి, డాక్టర్ శ్యామల రాణిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, ఆమె డాక్టర్ సర్టిఫికెట్ రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ను మంగళవారం కలిసి ఫిర్యాదు చేశారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ను ,డిఎంహెచ్వో ను కూడా కలిసినట్టుగా వివరించారు. చర్చల పేరుతో పిలిచి కులం పేరుతో దూషించి, అక్రమంగా అన్యాయంగా వారే తిరిగి కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని,తాము ఎస్పీ, జిల్లా కలెక్టర్ ను కలుస్తామని చెబితే వద్దు... కలువద్దు అని వారే బలవంతం చేసి ఉల్టా మాపై కేసులు పెట్టడం దౌర్జన్యంతో కూడిన వేధింపు కాబట్టి దళితులపై జరుగుతున్న దాడులను పరిగణలోకి తీసుకొని డాక్టర్ తో పాటు మిగతా డాక్టర్ లైనా శ్యామల సత్యనారాయణ, కల్లెం వెంకటరెడ్డి, కాలే సతీష్, శివ, సాయి కృష్ణ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎస్పీ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీ ని కలిసిన దళిత సంఘాల వారిలో చందల రాజన్న, అగ్గిమల్ల గణేష్, ఆరెల్లి మల్లేష్ అన్నెల లక్ష్మణ్, గాలిపెల్లి నాగన్న, ఇజ్జగిరి సంజయ్, ప్రభాకర్, దేవదాస్, జితేందర్, అశోక్, విట్టల్, అశోక్ సతీష్, కోరేటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎం అండ్ హెచ్ ఓ



మహబూబునగర్ అర్బన్, జూన్ 16( ప్రజాదర్బార్): ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి( డి ఎం అండ్ హెచ్ వో) డాక్టర్ ఏ శ్రీనివాసులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు.

### జెడ్పీహెచ్ఎస్‌లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై బీఆర్ఎస్ అభ్యంతరం

గండిపేట,జూన్ 16 (ప్రజాదర్బార్)మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ప్రోటోకాల్‌ను పాటించలేదని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ప్రోటోకాల్ హోదా కలిగిన ప్రజాప్రతినిధులను మాత్రమే ముఖ్య అతిథులుగా ఆహ్వానించాల్సి ఉండగా,అర్హత లేని వ్యక్తులకు వేదికపై ప్రాధాన్యం కల్పించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్‌రావు,జైరాం,షేక్ ఆరిఫ్,సుమనళిని,బొడ్డు శ్రీధర్,చెరుకూరి బాలాజీ,బిందు,శ్రీకర్ తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో రాజకీయ లేదా వ్యక్తిగత ప్రాధాన్యతలకు తావు లేకుండా నిబంధనల ప్రకారమే కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ చోటుచేసుకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ప్రభుత్వ ప్రోటోకాల్‌ను కచ్చితంగా అమలు చేసి విద్యాసంస్థల గౌరవాన్ని కాపాడాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు.



# జిల్లాలో చేపట్టనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా





మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బూత్ లెవెల్ సూపర్వైజర్లు, అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి మాస్టర్ ట్రైనర్లు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు తప్పులేని స్పష్టమైన ఓటర్ల జాబితా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

అందువల్ల అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకొని ఓటర్ల ధ్రువీకరణ మ్యాపింగ్ ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఓటర్ల జాబితాలో తప్పు నమోదులు అనవసర తొలగింపులు జరగకుండా జాగ్రత్త పడాలని అన్నారు. నకిలీ ఓటర్లు మరణించిన వ్యక్తుల పేర్లను తొలగించి ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా సవరించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పౌరుని ఓటు హక్కును పరిరక్షించేందుకు ఈ ప్రక్రియ అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను స్వేచ్ఛగా నిస్పాక్షింగా నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకొని ఓటర్ల ధ్రువీకరణ, మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో తప్పు నమోదులు అనవసర తొలగింపులు జరపకుండా జాగ్రత్త పడాలని అన్నారు బూత్ లెవెల్ అధికారులు (బి ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లి ఓటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడి వివరాలను ధృవీకరించిన తర్వాతే జాబితాలో మార్పులు చేయాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో ఈ ఆర్ ఓ లు నియోజకవర్గం పనిచేయాలని ఈపిఐసి డిప్యూటీ తాసిల్దార్లు కూడా అత్యంత బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. బి ఎల్ ఓ సూపర్వైజర్లు ఏసిఎల్ఎంటి లు శిక్షణలో అందించిన సూచనలు మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని మండల స్థాయిలో బిఎల్ఓ లకు నిర్వహించే శిక్షణలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సమగ్రంగా వివరించాలని ఆదేశించారు. ఎన్నికల విధులు సాధారణ ప్రభుత్వ పనులు కాదని, అత్యంత ప్రాధాన్యమైన బాధ్యతగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ ఐ ఆర్ విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ విషయాన్ని ట్రైనర్లు బిఎల్ఓ లకు కూడా స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. మండల స్థాయిలో ఏ ఈ ఆర్ ఓ లు నియోజకవర్గస్థాయిలో ఈ ఆర్ ఓ లు తమ పరిధిలోని మండలాలు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రతి ఐదు రోజులకు ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు.జిల్లా స్థాయిలో కూడా ఈ ఆర్ ఓ లు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు.సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత సాంకేతిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.ముఖ్యంగా తిరస్కరణలు అత్యంత జాగ్రత్తగా పరిశీలించి మాత్రమే చేపట్టాలని చెప్పారు.బి ఎల్ ఓ లు బూత్ లెవెల్ ఏజెంట్లు కలిసి ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు.

సంబంధిత పత్రాల ఆధారంగా అవసరమైన మార్పులు చేర్పులు చేయాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు తమ గుర్తింపు పత్రాలను సమర్పించి ధ్రువీకరణ ప్రక్రియలో సహకరించాలని కలెక్టర్ కోరారు.పూర్తిస్థాయి పరిశీలన అనంతరం మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, ద్వంద్వ నమోదు కలిగిన వారి పేర్లను తొలగించి కొత్తగా అర్హత సాధించిన ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చనున్నట్లు వివరించారు.

ఎస్ ఐ ఆర్ కార్యక్రమాల షెడ్యూల్ వివరాలు:జూన్ 15 నుంచి 24 వరకు శిక్షణ సన్నాహకాలు, ముద్రణ పనులు నిర్వహిస్తామని తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బి ఎల్ ఓలా ఇంటింటి సర్వే జరుగుతుందని చెప్పారు.జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేస్తారని తెలిపారు.జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురింపబడుతుందని జూలై 31 నుంచి ఆగస్టు 13 వరకు క్లైన్ లు అభ్యంతరాలు స్వీకరిస్తారని పేర్కొన్నారు.వాటి పరిష్కార ప్రక్రియ జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు కొనసాగుతుందని తెలిపారు.అక్టోబర్ ఒకటిన తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.శిక్షణ పొందిన అసెంబ్లీ నియోజకవర్గం తమ మండలాలకు వెళ్లి జూన్ 17 నుంచి 24 వరకు నిర్వహించే మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలలో బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, ఏ ఈ ఆర్ ఓ లకు సమగ్ర అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో

ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం కొనసాగుతున్నంతవరకు మండల తాసిల్దార్లు ఏ ఈ ఆర్ ఓ లు అందుబాటులో ఉండాలని క్లిష్టమైన సమస్యలు లేదా సందేహాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించాలని


కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు .ఎస్ ఐ ఆర్ అవగాహనకు సంబంధించి జూన్ 17న జిల్లా స్థాయిలో టూ కే రన్, జూన్ 18న అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 2కె రన్ నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జేవెల్సి హరిప్రియ, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బాలానగర్ మండలం జూన్ 16 (ప్రజా దర్బార్) బాలానగర్ 33/11కెవి సబ్ స్టేషన్ నుండి సరఫరా అయ్యే 11 కె.వి గౌతపూర్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు నరికివేత ఉండడం వలన విద్యుత్ సరఫరాలో బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2:00 వరకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా గౌతాపూర్, పెద్దాయపల్లి, నమ్యాతండా, బోడజనం పేట, అప్పాజీ పల్లి, పాల్గుమిదితండా లకి విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు, రైతులు, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బండ్ల గిరి సమీపంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

మహబూబునగర్ రూరల్, జూన్ 16( ప్రజా దర్బార్) :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు మంగళవారం నగరంలోని బండ్ల గిరి సమీపంలో గల మాతా శిశు ఆరోగ్య సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య సిబ్బందితో అక్కడ అమలవుతున్న కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. మంగళవారం నుండి ప్రారంభించిన "స్టాప్ డయేరియా" కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ఐదేళ్ల లోపు పిల్లలు డయేరియా కు గురికాకుండా ఆరోగ్యకరమైన ఆహారం, రక్షితమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను నివారించేందుకు ఐరన్ మాత్రలు ఇవ్వాలని, టీటీ ఇంజక్షన్లు సమయానుకూలంగా ఇవ్వాలని అన్నారు. చిన్నపిల్లలకు టీటీ ఇంజక్షన్లు 100 శాతం సమయానుకూలంగా



ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ అధికారులు పేషంట్లతో మాట్లాడారు.

# భరోసా నింపిన ఫ్లాగ్ మార్చ్-ప్రజల భద్రతే మా ప్రాధాన్యం

## - కావేరమ్మపేట, సెజ్ ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు- ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడమే లక్ష్యం






జడ్చర్ల,ప్రజాదర్బార్,జూన్16: ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ జడ్చర్ల పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్‌ఏఎఫ్) బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు జడ్చర్ల టౌన్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో కావేరమ్మపేట, సెజ్ (ఎస్ఈజెడ్) ప్రాంతాల్లో ఈ కవాతు చేపట్టారు. ఆర్ఏఎఫ్ సిబ్బంది, పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో జీవించేలా నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాలను అరికట్టడం, ప్రజల్లో అభద్రతా భావాన్ని తొలగించి భరోసా కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా అసాధారణ సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తూ సురక్షిత వాతావరణం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఎస్ఐ మల్లేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ బలగాలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోవు వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి




(ప్రజాదర్బార్/ మహబూబునగర్) వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వర్షాలు, వరదలు, సీజనల్ వ్యాధులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలం నాలుగు నెలలు అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఒకవేళ వరదలు గాని సీజనల్ వ్యాధులు గాని సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. మండల స్థాయి డిజాస్టర్ అధికారి మండల స్థాయిలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి గత సంవత్సరంలో ఏమైనా సమస్యలు ఏర్పడినవి వాటిని ఏ విధంగా పరిష్కరించారు.. అదేవిధంగా ఈసారి కూడా పరిష్కరించుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యానికి తావు లేదని అన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కార మార్గం చూసుకోవాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు వర్షాకాలంలో ప్రజలకు తగు జాగ్రత్తలు విషయంలో వారి కాంటాక్ట్ నెంబర్ ను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ రెండు రోజులకు ఒకసారి గ్రామస్థాయిలో దండోరా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా ఏదైనా అనుకోకుండా సంఘటనలు జరిగితే తక్షణమే వారి సహాయం తీసుకుని ప్రాణ నష్టం జరగకుండా చూసుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో రోడ్లపై వర్షపు నీరు ప్రవహించే ప్రదేశాలు క్యాజువల్ మీద వెళ్లే ప్రదేశం గుర్తించుకొని ప్రజలకు తగు జాగ్రత్తలు కల్పిం చాలన్నారు. వర్షాకాలం క్రిస్టియ మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి ఏమైనా సమాచారం వస్తే వాటిని మండల స్థాయి డివిజన్ స్థాయి అధికారులకు త్వరగా సమాచారం అందించేందుకు వీలుంటుందని తెలిపారు. దీని ద్వారా సమస్యను సత్వరమే పరిష్కరించే వీలుంటుందని తెలిపారు. జిల్లాలో మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి అన్నారు. లక్ష్యం వాయించే అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డి ఆర్ డి ఓ నరసింహులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, మునిసిపల్ కమిషనర్ లు, (మహబూబ్నగర్ జడ్చర్ల బూతురు దేవరకద్ర) సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు మండల కేంద్రానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాక

రాజాపూర్,జూన్ 16 (ప్రజాదర్బార్): రాజాపూర్ మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక శాసన సభ్యుడు జనంపల్లి అనిరుధ్ రెడ్డి బుధవారం మండల కేంద్రానికి వస్తున్నట్టు ఎఎంసి వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎఎంసి వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి గూడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేస్తారు అనంతరం సిగ్గమ్మ గూడ,రాఘవపూర్,మల్లేపల్లి గ్రామాల్లో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొంటారు అని తెలిపారు. భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొనాలని శేఖర్ గౌడ్ తెలిపారు.

# అయిజలో క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యం -- ఆగి ఉన్న బైక్ నుజ్జు,

అయిజ జూన్ 16,( ప్రజా దర్బార్):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లో అయిజ పట్టణ కేంద్రంలో గద్వాల్ రోడ్డు, శ్రీ శ్రీ శ్రీ స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయం సమీపంలో క్రేన్ డ్రైవర్ రాంగ్ రూట్‌లో వచ్చిన క్రేన్, రోడ్డు పక్కన ఆపి ఉన్న బోయలగుడం గ్రామానికి చెందిన మౌల గారి టీ జి 33 5522 గల యూనికాన్ బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో బైక్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. వాహనాన్ని ఆపకుండా వెళ్తున్న క్రేన్ డ్రైవర్‌ను స్థానికులు వెంబడించి అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ రూట్‌లో వచ్చి బైక్ కు నష్టానికి కారణమైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# పోతారం గ్రామంలో మేలుకొలుపు అవగాహన సదస్సు

శివ్వంపేట, జూన్ 16 ( ప్రజాదర్బార్ ) : మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు, మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతారం గ్రామంలో 'మేలుకొలుపు' పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగం, మత్తుపదార్థాల (డ్రగ్స్) వల్ల కలిగే నష్టాలు, బాల్య వివాహాలు, విద్యార్థుల భవితవ్యం, తల్లిదండ్రుల విలువ, సెల్ ఫోన్ మాయలో పడకుండా లక్ష్య సాధన, మరియు మూఢనమ్మకాలపై కళాబృందం వారు ఆటపాటలు, మ్యాజిక్ ద్వారా ఎంతో చక్కగా అవగాహన కల్పించారు. మెదక్ హెడ్ కానిస్టేబుల్ సురేందర్, గంటపాటు విజ్ఞానదాయకమైన విషయాలను వివరించారు. అలాగే మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, కూడా విలువైన సూచనలు చేశారు. వారిద్దరికీ మరియు పోలీస్ శాఖ అధికారులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట వినోద మహేందర్, ఉప సర్పంచ్ ఇమ్మడి దుర్గమ్మ , వార్డు సభ్యులు మన్నె సురేష్, మంద యాదగిరి, సంకి శ్రీకాంత్, చెలిమెల శ్రీహరి, పాల్గొన్నారు. కార్యక్రమం ఆలస్యమైనా ఓపికగా వేచి ఉండి, తిలకించిన గ్రామస్తులందరికీ, అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు మరియు యువతకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.



# దక్షిణ మధ్య రైల్వేకు జాతీయ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ అవార్డు

**-పి సి ఎస్ టి ఈ బృందాన్ని అభినందించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్- ఐ ఆర్ ఎస్ ఈ మరియు ఐ ఆర్ ఎస్ టి ఈ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు 2026 లో ప్రతిష్టాత్మక జాతీయ సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్ అవార్డు**






(ప్రజాదర్బార్/ హైదరాబాద్) దక్షిణ మధ్య రైల్వే కు రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూషన్ ఆఫ్ రైల్వే సిగ్నల్ ఇంజనీర్స్( ఐ.ఆర్.ఎస్.ఈ), ఇండియన్ సెక్షన్ మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైల్వే సిగ్నల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీర్స్( ఐ.ఆర్.ఎస్.టి.ఈ) సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు మరియు ప్రదర్శన 2026 లో ప్రతిష్టాత్మక జాతీయ సిగ్నల్ అండ్ టెలికామ్యూనికేషన్( ఎస్ అండ్ టి) అవార్డు లభించింది. ఈ అవార్డును 2026 జూన్ 12న కొత్త ఢిల్లీలో అందజేశారు. ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ 20026 జూన్ 10 నుండి 13 వరకు కొత్త ఢిల్లీలోని భారత్ మండపంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహాసభలో వికసిద్భారత్ – 2047, లక్ష్యానికి అనుగుణంగా, కృత్రిమ మేధస్సు ఆధారిత తదుపరి తరం రైల్వే కంట్రోల్, కమాండ్ మరియు సిగ్నలింగ్ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధి మరియు తయారీ పై ప్రధానంగా దృష్టి సారించబడింది.

ఈ ప్రదర్శనలో 30 రైల్వే సంస్థలు, 25 ప్రముఖ విద్యాసంస్థలు మరియు దాదాపు 200 మంది ప్రదర్శన కారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు పదివేల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సులో భారతీయ రైల్వే వ్యవస్థ కోసం అధునాతన సాంకేతికతలు, వినూత్న వేదికలు మరియు పరిష్కారాలను ప్రదర్శించే సాంకేతిక సెమినార్లు మరియు ప్రదర్శనలు ఉన్నాయి. వివిధ విభాగాలలో అత్యుత్తమ పనితీరును గుర్తించి రైల్వేలకు మరియు ఇతర ఏజెన్సీలకు అవార్డులు కూడా ప్రధానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ను దేశంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన రైల్వే జోన్ గా ఎంపిక చేసి, ప్రతిష్టాత్మకమైన జాతీయ సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్ అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డు దక్షిణ మధ్య రైల్వే నిరంతరం చూపిస్తున్న అద్భుతమైన పనితీరు, కవచ్ వ్యవస్థ మరియు డిజిటల్ ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం లు అమలులో నూతన ప్రమాణాలను నెలకొల్పినందుకు లభించింది.

జూన్ వ్యాప్తంగా కవచ్ వెర్షన్ 4.0 అమలును వేగవంతం చేస్తూ, విజయవంతంగా నిర్వహించడం ద్వారా దక్షిణ మధ్య రైల్వే గణనీయమైన పురోగతిని సాధించింది. అదే సమయంలో జూన్ లోని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో డిజిటల్ ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం ప్రారంభించడం ద్వారా సిగ్నలింగ్ వ్యవస్థల ఆధునీకరణను చేపట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే 21 డిజిటల్ ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం లను ప్రారంభించింది. 486 రూట్ కిలోమీటర్ల మేర కవచ్ 4.0 అమలు చేసింది అలాగే 40079 గ్రూప్ కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ ను ప్రారంభించింది. ఈ అధ్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల రైలు ప్రయాణాలలో భద్రత పెరగడమే కాకుండా రైల్వే కార్యాచరణ సామర్థ్యం మరింత మెరుగుపడనున్నాయి. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజనీర్ మురళీకృష్ణ తన బృందంతో కలిసి మంగళవారం(16.06.2026) నాడు సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ ను మర్యాదపూర్వకంగా కలిసి సాధించిన ఈ విశిష్ట విజయంపై వివరాలను తెలియజేశారు. సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ విభాగం అధికారులు సిబ్బంది చూపిన అంకితభావం కృషిని అభినంది వారి సమిష్టి ప్రయత్నాల ఫలితంగానే దక్షిణ మధ్య రైల్వే కు ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైల్వే వ్యవస్థను సమర్ధవంతంగా పర్యవేక్షించడానికి, రైళ్ళను సురక్షితంగా నడపడానికి సిగ్నలింగ్ మరియు కమ్యూనికేషన్ వ్యవస్థల ఆధునికీకరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్ శాఖల అధికారులు సిబ్బంది ఇదేవిధంగా సహాయాన్ని వేగాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట. ప్రైవేటు వద్దు అంగన్వాడి ముద్దు. సిడిపిఓ శాంతిరేఖ.

ఆమనగల్ ప్రతినిధి జూన్ 16 ప్రజా దర్బార్ రంగారెడ్డి జిల్లా మండలం ఆమనగల్ అంగన్వాడి కేంద్రం పదో కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం చిన్నారులతో అంగన్వాడి సెంటర్లో మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు బాలబాలికలను అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయాలని పిల్లలు పౌష్టికారులోపము లో నమోదు చేయాలని సిడిపిఓ శాంతి రేఖ తెలిపారు కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అనిత అంగన్వాడి టీచర్ నబియా యాదమ్మ ఆయా పిల్లల తల్లులు పాల్గొన్నారు



## క్రీడలలో రాణించి ఖ్యాతిని చాటాలి- జాయింట్ కలెక్టర్ ఏపూరి భాస్కరరావు

(ప్రజాదర్బార్ /ఉప్పల్) యువత క్రీడలలో రాణించి భారత ఖ్యాతిని చాటాలని యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఏపూరి భాస్కరరావు మేరు పిలుపునిచ్చారు. తెలంగాణ మీరు యువత ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే మల్టీపర్పస్ స్టేడియం లో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ మేరు కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకట్రాజ్యం మేరు, ఉపాధ్యక్షులు మాడిశెట్టి లక్ష్మీనారాయణ మేరు, తెలంగాణ మేరు డ్రస్ చైర్మన్ కోడిశెట్టి నరసింహారావు మేరు, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కీర్తి వేణుగోపాల్, మీరు సంఘం మాజీ అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్ మేరు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇటువంటి గవర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. టోర్నమెంట్ నిర్వహణలో పెండ్యాల గిరిధర్ మేరు, గుడ్డేటి అరుణ్ మేరు, కోవూరు చంద్రకాంత్ మీరు రాపర్తి సాయినాథ్ మీరు కొత్తపల్లి రమేష్ మేరు కీలకపాత్ర పోషించారు .పోటీలలో విజేతలైన క్రీడాకారులకు అతిథులు అభినందనలు తెలియజేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి శ్రీనివాస్ మేరు, మునిగాల దీన దయాల్ మేరు, మాడిశెట్టి నవీన్ మేరు, రుద్రాంగి కరుణాకర్ మేరు తదితరులు పాల్గొన్నారు.



# రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్ష నిర్వహించిన
# ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాతూర్

## సమీక్షా సమావేశంలో పాల్గొన్న విజయవాడ విశాఖపట్నం గుంతకల్ గుంటూరు డివిజన్ ల డి.ఆర్.ఎం.లు






(ప్రజాదర్బార్ /విశాఖపట్నం) దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాత్యు మంగళవారం నాడు విశాఖపట్నం లోని డెక్ భవనంలో రుతుపవన సీజన్( వర్షాకాలం) సందర్భంగా ఏర్పడే ఇబ్బందులు వాటి నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సురక్షితమైన సౌకర్యవంతమైన రైలు కార్యకలాపాల నిర్వహణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్ మరియు గుంటూరు డివిజన్ ల డివిజనల్ రైల్వే మేనేజర్లు, ఆయా శాఖల ప్రధాన అధిపతులు పాల్గొన్నారు. రైల్వే నిర్వహణ మరియు భద్రత విషయంలో అనేక విషయాలను తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి వివరించారు. రైలు పట్టాల సమీపంలో ఉన్న చెట్లను వెంటనే తొలగించాల్సిందిగా ఆదేశించారు.

రైలు కార్యకలాపాల భద్రత మరియు సురక్షితమైన రైలు కార్యకలాపాల నిర్వహణ కోసం తీసుకోవలసిన అన్ని చర్యలను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నదులు వాగులు వంతెనలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. సిబ్బంది మరియు ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా చూడాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణ కోసం చేపట్టే అన్ని సాంకేతిక పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ సూపర్వైజర్లు వర్షాకాలం లో 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ సిబ్బందిని కూడా అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. చిన్న పొరపాటు ఎంతోమంది ప్రాణాలు పోగొట్టే ప్రమాదం ఉంటుందని, అందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం, ఆలస్యం అనే మాటలకు తావు లేకుండా చూసుకోవాలని సూచించారు. సెలవులలో రైళ్లలో రద్దీ విషయంలో కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. సమయానుకూలంగా మార్పులు చేసుకుంటూ అప్రమత్తంగా ఉంటూ రైలు కార్యకలాపాలను చక్కగా నిర్వహించాలని ఆదేశించారు. రైలు పట్టాలను, వంతెనలను సిగ్నల్ ను మరమ్మతులు చేసినప్పుడు రైలు పట్టాల సమీపంలో ఎలాంటి వ్యర్థాలు కానీ పనిముట్లు గాని విడిచిపెట్టకూడదని తెలిపారు. 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ రైలు కార్యకలాపాలను చక్కగా నిర్వహించాలని, అప్పుడే రైల్వే ఆస్తులను ప్రయాణికుల ప్రాణాలను కాపాడుతూ వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చగలుగుతామని సందీప్ మాతూర్ తెలిపారు.

## ప్రజల భద్రతకు 'మీ సురక్ష'... మూడుచింతలపల్లిలో అవగాహన కార్యక్రమం

శామీర్ పేట,జూన్16(ప్రజాదర్బార్): మూడుచింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'మీ సురక్ష' (వీవవ ాబతీఖుఎంష్ఘు) యాప్‌పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గృహ సహాయకులు, ఇంటి పనివారు, డ్రైవర్లు తదితరుల వివరాలను నమోదు చేసి వారి బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ చేపట్టే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా 'మీ సురక్ష' యాప్ ద్వారా గృహ సహాయకుల వివరాలను నమోదు చేసుకోవడం వల్ల ప్రజల భద్రత మరింత మెరుగు పడుతుందని వివరించారు. ప్రజలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు,కాలనీల సంక్షేమ సంఘాలు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకుని తమ ప్రాంతాల్లో పనిచేస్తున్న గృహ సహాయకుల వివరాలను నమోదు చేయాలని అధికారులు సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు సోమిరెడ్డి, కృష్ణ, పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.




## అల్పాహార పథకం కోసం స్థలాల పరిశీలన..
## అలియాబాద్, కేశవరంలో కలెక్టర్ మను చౌదరి పర్యటన...



మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,జూన్16(ప్రజాదర్బార్):మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసేందుకు కేంద్రీకృత వంటగది (సెంట్రలైజ్డ్ కిచెన్) నిర్మాణానికి అవసరమైన స్థలాల పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మంగళవారం అలియాబాద్, కేశవరం ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అలియాబాద్, కేశవరం గ్రామాల్లో మూసివేసి ఉన్న బీసీ ప్రీమెట్రిక్ హాస్టళ్లను పరిశీలించిన కలెక్టర్, హాస్టళ్లు ఎప్పటి నుంచి మూసి ఉన్నాయో, అందుబాటులో ఉన్న స్థలం ఎంత ఉందో బీసీ సంక్షేమ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికను అందజేయాలని శామీర్‌పేట, మూడుచింతలపల్లి తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల హాజరు, కొత్త అడ్మిషన్ల వివరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనం నాణ్యత, పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫుట్‌బాల్, క్రికెట్ కిట్లు కావాలని కోరగా, వాటిని అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే అల్పాహార నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్న మన్న ట్రస్ట్ ప్రతినిధులతో సమావేశమైన కలెక్టర్, కార్యక్రమ అమలుపై వివరాలు తెలుసుకుని అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమం లో,జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, శామీర్‌పేట తహసీల్దార్ శ్రీనివాస్, మూడు చింతలపల్లి తహసీల్దార్ మహమ్మద్ ఇద్రీస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

